2న 6, 7, 22, 27 వార్డుల్లో 'ప్రజాపాలన'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' ఆరు గ్యారెంటీల పథకం దరఖాస్తుల స్వీకరణకు ఆది, సోమవారం ఉండదని, తిరిగి జనవరి 2న కొనసాగుతుందని అధికారులు తెలిపారు. జనగామలోని 6, 7, 22, 27వ వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. 6వ వార్డుకు సంబంధించి పాత మున్సిపల్ కార్యాలయం బిల్డింగ్, 7వ వార్డుకు సంబంధించి గిర్నిగడ్డ ఏబీవీ హైస్కూల్, 22వ వార్డుకు సంబంధించి సాయినగర్ కమ్యూనిటీ హాల్, 27వ వార్డుకు సంబంధించి రైల్వేస్టేషన్ రోడ్డు ప్రైమరీ స్కూల్ ఆవరణలో లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుంది. జనవరి 3న 10, 14, 25, 28వ వార్డుల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. 10వ వార్డుకు సంబంధించి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, 14వ వార్డుకు సంబంధించి అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్, 25వ వార్డుకు సంబంధించి గడి బజార్ ఈ-సేవా కేంద్రం, 28వ వార్డుకు సంబంధించి గుండ్లగడ్డ యూపీఎస్ కేబీ (కొత్తబస్తీ)లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.

పాలకుర్తిలోని కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ శివలింగయ్య

'ప్రజాపాలన' కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ చౌరస్తా/పాలకుర్తి, డిసెంబర్ 30 : జనగామ పట్టణంలోని 3వ వార్డు బాలాజీనగర్‌లోని 'ప్రజా పాలన' కేంద్రంతోపాటు పాలకుర్తిలోని కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 12 మండలాలతో పాటు జనగామ మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారులు, అదనపు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లబ్ధిదారులు అధికంగా ఉన్నచోట ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి చివరి దరఖాస్తు తీసుకునేంత వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు ఫారాల జిరాక్స్‌లను విక్రయించినట్లుగాని, దరఖాస్తుదారులకు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇతర జిరాక్స్ ప్రతులకు అధిక ధరలు తీసుకున్నా చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసిని, డీసీఎస్‌వో రోజారాణి, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ రాము, డీఎంవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ మొగులప్ప ,తహసీల్దార్ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు.

క్రీడా సామగ్రిని అందిస్తున్న సర్పంచ్ శివకుమార్

'క్రీడలతో మానసికోల్లాసం'

రఘునాథపల్లి, డిసెంబర్ 30 : క్రీడలు స్నేహభావంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రికెట్, వాలీబాల్ క్రీడాకారులకు క్రీడాకిట్లు, టీషర్టులు ఆయన పంపిణీ చేశారు. శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఉపసర్పంచ్ యాదరాములు, పంచాయతీ కార్యదర్శి కవిత, కోఆప్షన్ సభ్యులు లింగారెడ్డి రాయపురెడ్డి, ఎండీ సుభాన్‌ఆలీ, సింగారం సుజిత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

తలనొప్పి వేదిస్తుందా..
★నిరంతరం తలనొప్పి, వాంతికి వచ్చినట్లుగా ఉండటం, అల్లరి భరింపలేక పోవడం, చికాకుగా ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియోఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-00

HOUSE FOR SALE
★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

TO-LET
★#1-7-1589, శ్రీనివాస నగర్, HNK, కాళోజీకళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 2BHK 1st Floor, Rs. 7500/- అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

WANTED
jobs Apply Now!
★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరులో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

లింగాలఘనపురం : కళ్లెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



జనగామ చౌరస్తా : జనగామ పట్టణంలో దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు

'ప్రజాపాలన'కు దరఖాస్తుల వెల్లువ

- జనగామ పట్టణంలో మూడో రోజు 2157 దరఖాస్తులు
- పలు కేంద్రాల్లో సరిపడా కుర్చీలు, వసతులు లేక ప్రజల పాట్లు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా శనివారం మూడో రోజు జనగామ పట్టణంలోని 1, 3, 5, 12వ వార్డుల్లో ప్రజల నుంచి 2,157 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. వీటిలో 1763 దరఖాస్తులు ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి కాగా, మరో 394 దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతరాత్ర వాటికి సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేసే ఫారాలు అయిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రజలకు సరిపడా కుర్చీలు సమకూర్చకపోవడంతో పలువురు మహిళలు నేలపై కూర్చొని దరఖాస్తులను నింపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఆర్డీవో మురళీ కృష్ణ ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామగళ్ల అరుణ విజయ్ కుమార్, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, దేవరాయ నాగరాజు, గుర్రం భూలక్ష్మి నాగరాజు, బీఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జనగామ రూరల్ : మరిగడిలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసేవారు ఎంతమంది ఉన్నా జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని జడ్పీసీఈవో అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని మరిగడి, శామీర్‌పేట, ఓబుల్ కేశ్వాపూర్, ఎల్లంల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ప్రతి ఒక్కరికీ అందిస్తామని, జిరాక్స్ కాపీలు తీసుకోవద్దన్నారు. శామీర్‌పేటలో ఆర్డీవో మురళీకృష్ణ ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, డీఏవో ఉల్లోజు వినోద్‌కుమార్, ప్రత్యేక అధికారులు చౌడేశ్వరి, నరేంద్ర, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, సర్పంచులు తాండ్ర స్వరూపా, ఇట్టబోయిన రజితాశ్రీనివాస్, ఎర్ర సుజాత, చేర్యాల రేణుక, ఎంపీటీసీ కొమ్ము జగదీశ్, సలేంద్ర మహేశ్వరి శ్రీనివాస్, అధికారులు అనిల్, మాధవరెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మూడో రోజు మండలంలోని ఇప్పగూడెంలో 1,302 మంది, తాటికొండలో 771 మంది దరఖాస్తులు సమర్పించారని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి తెలిపారు. తాటికొండలోని ప్రజాపాలన కార్యక్రమాన్ని టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పరిశీలించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి, ఎంపీవో సుధీర్‌కుమార్, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఏపీవో ప్రేమయ్య, ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : ప్రజాపాలనలో భాగంగా మూడు రోజుల్లో మండలంలోని 12గ్రామాల్లో 7,958 కుటుంబాలు దరఖాస్తు చేశాయని ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం దేవరుప్పులలో 901మంది, మన్‌పహాడ్‌లో 189మంది, చౌడూరులో 181మంది, కోలుకొండలో 270మంది ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేశారు. జనరల్ దరఖాస్తులు 970మంది నుంచి వచ్చాయి. ఆది, సోమవారాలు సెలవులు ఉన్నందున జనవరి 2న ధరావత్ తండా, ధర్మగడ్డ తండా, దేవునిగుట్ట తండా, దుబ్బతండా గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని కళ్లెం, చీటూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. సంక్షేమ పథకాల కోసం కళ్లెంలో 721మంది, చీటూరులో 345మంది దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్లు లత, శంకరయ్య, తహసీల్దార్ వినయలత. ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, ఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో సౌజన్య, ఏఈలు శ్రీనివాస్, శంకర్, రోహిణి, సబ్ ఇంజినీర్ ఝాన్సీ, ఏపీఎం శంకరయ్య, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, ఎంఈవో విష్ణుమూర్తి, ఎంఆర్ఐలు కిశోర్, రాకేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హౌంసమ్మ, సావిత్రి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాపురం ఇందిర అన్నారు. మండలంలోని గబ్బెట, ఫత్తే షాపురం, కోడూరు, మేకలగట్టు, కోమల్ల, వెల్ది గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. ఫత్తేషాపురం గ్రామాన్ని ఆమె సందర్శించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఎంపీపీ మేకల వరలక్ష్మి, ఎంపీడీవో హసీం, నాయకులు కోళ్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల ప్రత్యేకాధికారులు ఇస్మాయిల్, బాలకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని గోపాల్‌నగర్, కొన్నె, దబ్బగుంటపల్లిలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచులు పర్వతం మధుప్రసాద్, వేముల వెంకట్‌గౌడ్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు గుర్రాల లలిత, నర్సమ్మాసిద్ధిరాములుతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏవో విద్యాకర్‌రెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, ఈసీ జగదీశ్, నోడల్ అధికారి మూర్తి, పంచాయతీ కార్యదర్శులు మోకు కవిత, ఉపేందర్, శ్రీనివాసాచారి, నాయకులు సాగర్‌గౌడ్, వేముల లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండలంలోని వెల్దండలో నిర్వహించిన ప్రజాపాలనలో ప్రత్యేకాధికారులు దామోదర్‌రావు, ప్రసాద్ పాల్గొనగా, సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఖాజానయీమొద్దీన్, ఎంపీవో అరవింద్, ఏపీఎం రవి పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, డీటీ చంద్రమోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని ఫతేపూర్, గార్లగాండతండ, నష్కల్, వంగాలపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో సర్పంచులు రూప్లానాయక్, తులసి, స్వప్నావెంకటేశ్, ప్రణితాప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ పాశం శిరిషాసురేశ్, చిల్పూరు మండల ఇన్‌చార్జి తీగాల మహేందర్, మండల స్పెషల్ ఆఫీసర్ కోర్నెల్, అడిషనల్ స్పెషల్ ఆఫీసర్ రమేశ్, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మాధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శులు శేషుకుమార్, అజిజ్‌పాషా, రంగారెడ్డి, స్నేహ, బాబునాయక్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీఎమ్మార్ లక్ష్యం పూర్తి చేయాలి

- పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : వానకాలం, యాసంగి సీజన్‌కు (2022-23) సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్) రోజువారీ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయించాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యతో సీఎమ్మార్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం ఈ సీజన్‌లో ఇచ్చిన లక్ష్యం పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ శివలింగయ్య సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లర్లు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లై టీఎన్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శివలింగయ్య

సమ్మక్క జాతరలో షాపుల నిర్వహణకు వేలం పాట నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు

మల్లన్నగండి సమ్మక్క జాతర కమిటీ గౌరవాధ్యక్షుడిగా సుధీర్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 30 : మండలంలోని తాటికొండ, జిట్టగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని మల్లన్నగండిలో వచ్చే ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క జాతర నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షుడిగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా కోరుకొప్పుల మహేందర్, ఉపాధ్యక్షుడిగా సుమన్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. పూర్తి కమిటీని వారం రోజుల్లో ఎన్నుకుంటారని తెలిపారు. ఇదిలా ఉండగా సమ్మక్క జాతర టెండర్లలో రూ. 12.62 లక్షల ఆదాయం సమకూరింది. మద్యం, బంగారం (బెల్లం), కోళ్లు, కొబ్బరికాయల విక్రయానికి గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. రెండేళ్ల క్రితం జాతరకు రూ.7.04 లక్షల ఆదాయం లభించగా, ఈసారి మరింత పెరిగింది.

కోల్‌కతా సభకు తరలిన టీఎన్జీవోస్ నాయకులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు లుంబ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్వహించిన సమావేశానికి టీఎన్జీవోఎస్ జిల్లా నాయకులు తరలివెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు, ఆదాయ పరిమితి రూ.10లక్షలకు పెంపు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ అక్కడ సభ నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గులేర్ గురితప్పి పగిలిన రైలు అద్దం

వ్యక్తిని అరెస్టు చేసిన ఆర్పీఎఫ్ సిబ్బంది

కాజీపేట, డిసెంబర్ 30 : పక్షిని వేటాడుతుండగా గులేర్ గురితప్పి రాయి తగిలి వందేభారత్ రైలు అద్దం పగిలిన ఘటన జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. కాజీపేట ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు వందే భారత్ రైలు కిటికీ అద్దాన్ని రాయితో పగులగొట్టినట్లు సమాచారం వచ్చింది. దీంతో ఆర్పీఎఫ్, జీఆర్పీ, లోకల్ పోలీసుల సహకారంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో క్యాట్‌బాల్ (గులేర్)తో పక్షుల వేట చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు తన పేరు హరిబాబు అని, జనగామ జిల్లా అంబేద్కర్ నగర్‌లో ఉంటానని చెప్పాడు. కూలి పనికి వెళ్తానని, దొరకని రోజు పక్షులను వేటాడుతానని తెలిపాడు. శనివారం పక్షులను వేటాడుతుండగా గులేర్ గురి తప్పి రాయి తగిలి రైలు అద్దం పగిలిందని చెప్పాడు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశామని ఆర్పీఎఫ్ సీఐ తెలిపారు. కార్యక్రమంలో జీఆర్పీ ఎస్సై ఐలయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

చిల్పూరు, డిసెంబర్ 30 : మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు జగిత్యాల సాంబరాజు (30) ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానలో చేర్చారు. ఈ నేపథ్యంలో బాధితుడు శుక్రవారం మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



సాంబరాజు (ఫైల్)

'ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : తెలంగాణ ఉద్యమంలో పోలీసు స్టేషన్‌లో కేసు నమోదై 'ఎఫ్ఐఆర్' నంబరు, జైలు కు వెళ్లిన వివరాలున్న వారినే గుర్తించేలా ప్రభుత్వం ఆదేశాలివ్వడం సరికాదని, ఇది మిగతా ఉద్యమకారులను అవమానించడమేనని పలువురు ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జనగామ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మంతెన మణి, వంగ ప్రణీత్‌రెడ్డి, వంగ భీమ్‌రాజ్, అన్వర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం 'ప్రజాపాలన' పేరిట స్వీకరిస్తున్న దరఖాస్తు ఫారంలో ఎఫ్ఐఆర్, జైలుకు వెళ్లిన వివరాలుండాలని పేర్కొనడం సరైంది కాదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక మంది ఉద్యమకారులు ఆమరణ దీక్షలు, సభలు, సమావేశాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. కేసులు నమోదైన వారినే కాకుండా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని కూడా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేయాలని సూచించారు.

మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు

జాతీయ లోక్ అదాలత్‌లో 3904కేసులు పరిష్కారం

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : జనగామలోని కోర్టు ఆవరణలో శనివారం జిల్లా న్యాయ సేవాధికా ర సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ ముఖ్యఅతిథిగా హాజరై కక్షిదారులకు అ వార్డు కాపీలను అందజేశారు. రవీంద్రశర్మ మాట్లాడుతూ రాజీపడడమే రాజమార్గం అన్నారు. దీంతో సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో క్రిమిన ల్, సివిల్, బ్యాంకు ప్రీ లిటిగేషన్ కేసులతో కలిపి మొ త్తం 3904 కేసులు పరిష్కరించినట్లుగా రవీంద్రశర్మ తెలిపారు. వీటిలో క్రిమినల్ కేసులు-3640, సివిల్ కేసు లు-85, ప్రీలిటిగేషన్ కేసులు-179 పరిష్కారమయ్యాయని వివరించారు. జిల్లా కోర్టులో నాలుగు బెంచ్‌లు ఏర్పాటు చేయగా మొదటి బెంచ్‌కు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ, సభ్యుడిగా అడ్వకేట్ కే చంద్రశేఖర్, రెండో బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్, మెంబర్‌గా ఎం సంధ్యారాణి, మూడో బెంచ్‌కు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత, మెంబర్‌గా బీ స్వప్న, నాలుగో బెంచ్‌కు స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ డీ వెంకట్రామ్ నర్సయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ అడ్వకేట్స్, పోలీసు, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, ఇన్స్యూరెన్స్ అధికారులు పాల్గొన్నారు.

కక్షిదారులకు అవార్డు కాపీలను అందజేస్తున్న జడ్జి రవీంద్ర శర్మ

'ప్రజాపాలన'లో పలు సందేహాలు

రేషన్ కార్డుల కోసం అత్యధిక దరఖ